# స్థానిక సంస్థలు

**1.** జిల్లా ప్రణాళికా కమిటీకి సంబంధించిన రాజ్యాంగ నిబంధన ఏది?

1) 243ZD  2) 243ZA  3) 243ZC  4) 243ZB

**2.** జిల్లా ప్రణాళికా కమిటీ అధ్యక్షుడు ఎవరు?

1) జిల్లా కలెక్టర్  2) జిల్లా పరిషత్ ఛైర్మన్  3) జిల్లా మంత్రి  4) ఎవరూ కాదు

**3.** జిల్లా పరిషత్‌లో స్థాయీ సంఘాల సమావేశాలు....

1) నెలకి ఒకసారి తప్పక జరగాలి  2) నెలకి రెండుసార్లు తప్పక జరగాలి

3) రెండునెలలకు ఒకసారి తప్పక జరగాలి  4) మూడునెలలకు ఒకసారి తప్పక జరగాలి

**4.** జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశం కోరం ఎంత?

1) 1/3వ వంతు  2) 1/2వ వంతు  3) 1/4వ వంతు  4) 1/5వ వంతు

**5.** జిల్లా పరిషత్ స్థాయీ సంఘాల అధ్యక్షులను ఎవరు నియమిస్తారు?

1) జిల్లా కలెక్టర్  2) జిల్లా పరిషత్ ఛైర్మన్

3) జిల్లా మంత్రి  4) ఎవరూ కాదు

**6.** జిల్లా పరిషత్‌కు సంబంధించి కలెక్టర్ పాత్ర ....

1) స్థాయీ సంఘాల సమావేశానికి శాశ్వత ఆహ్వానితుడు

2) జిల్లా పరిషత్ పనితీరు గురించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపిస్తారు

3) జిల్లా పరిషత్‌లో వివిధ పదవులకు ఎన్నికలు నిర్వహిస్తారు

4) పైవన్నీ

**7.** మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను రాజ్యాంగంలోని ఏ భాగంలో పేర్కొన్నారు?

1) 3వ  2) 9వ  3) 8వ  4) 5వ

**8.** రాష్ట్రస్థాయి ఎన్నికల సంఘాన్ని ఎవరు ఏర్పాటు చేస్తారు?

1) రాష్ట్ర గవర్నర్  2) రాష్ట్ర ముఖ్యమంత్రి

3) కేంద్ర ఎన్నికల సంఘం  4) రాష్ట్రపతి

**9.** స్థానిక స్వపరిపాలనా సంస్థలకు అధిక ప్రాధాన్యం ఇచ్చినవారు?

1) మొగలులు  2) చోళులు  3) శాతవాహనులు  4) బ్రిటిషర్లు

**10.** ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంఘం ఎన్నోది?

1) రెండోది  2) మూడోది  3) నాలుగోది  4) అయిదోది

**11.** సర్పంచ్ పదవి ఏ కారణంగానైనా ఖాళీ అయితే తిరిగి ఎన్ని నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాలి?

1) 2 నెలలు  2) 3 నెలలు  3) 4 నెలలు  4) 6 నెలలు

**12.** పన్నులు వేసే అధికారం ఎవరికి ఉంది?

1) గ్రామ పంచాయతీ  2) మండల పరిషత్

3) జిల్లా పరిషత్  4) ఈ మూడింటికి


www.eenadupratibha.net

**13.** సర్పంచ్ పదవికి పోటీ చేసిన వ్యక్తికి డిపాజిట్ దక్కాలంటే ఎన్ని ఓట్లు పొందాలి?

1) 1/6వ వంతు 2) 1/5వ వంతు 3) 1/4వ వంతు 4) 1/10వ వంతు

**14.** కిందివారిలో ఎవరు మండల పరిషత్ సమావేశాలకు శాశ్వత ఆహ్వానితులుగా హాజరు కావచ్చు?

1) సర్పంచ్‌లు 2) కలెక్టరు 3) సర్పంచ్‌లు, కలెక్టరు 4) ఇద్దరూ కాదు

**15.** మండల పరిషత్ సమావేశాల నిర్వహణకు కోరం ఎంత?

1) 1/3 వంతు 2) 1/4 వంతు 3) 1/5 వంతు 4) 1/6 వంతు

**16.** ఎంపీపీ (MPP) స్థానాల రిజర్వేషన్లను ఏ స్థాయిలో జనాభా ప్రాతిపదికన నిర్ణయిస్తారు?

1) డివిజన్ 2) జిల్లా 3) రాష్ట్ర 4) జోనల్

**17.** కిందివాటిలో సరైన వ్యాఖ్యలను గుర్తించండి.

1) ఎంపీటీసీ సభ్యులు పార్టీ ప్రాతిపదికపై ఎన్నికవుతారు

2) ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు వర్తిస్తాయి

3) ఎంపీటీసీ సభ్యుడిగా పోటీచేయడానికి ఆ మండల పరిధిలో ఓటరు అయి ఉండాలి

4) పైవన్నీ

**18.** కిందివాటిలో సరైన వ్యాఖ్యలను గుర్తించండి.

1) గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టవచ్చు

2) మండల పరిషత్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టవచ్చు

3) జిల్లా పరిషత్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టవచ్చు

4) పైవన్నీ

**19.** జిల్లా పరిషత్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులపై పదవీకాలంలో ఎన్నిసార్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టవచ్చు?

1) ఒక్కసారి 2) రెండుసార్లు 3) ఎన్నిసార్లు అయినా 4) అయిదుసార్లు

**20.** జిల్లా ప్రణాళికా కమిటీ/ బోర్డు తన నివేదికను ఎవరికి సమర్పిస్తుంది?

1) రాష్ట్ర ప్రభుత్వానికి 2) కలెక్టర్‌కి

3) కేంద్ర ప్రభుత్వానికి 4) పంచాయతీరాజ్ శాఖా మంత్రికి

**21.** కిందివాటిలో సరైన వ్యాఖ్యలను గుర్తించండి.

1) జిల్లా ప్రణాళికా బోర్డుకు లేదా కమిటీకి రాజ్యాంగబద్ధత ఉంది

2) జిల్లా ప్రణాళికా బోర్డు లేదా కమిటీలో మొత్తం సభ్యుల సంఖ్య 30

3) జిల్లా పరిషత్ ఛైర్మన్ జిల్లా ప్రణాళికా బోర్డు లేదా కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు

4) పైవన్నీ సరైనవే

**22.** కిందివాటిలో సరైన వ్యాఖ్యలను గుర్తించండి.

1) జిల్లా పరిషత్ స్థాయీ సంఘాలు రెండునెలలకు ఒకసారి తప్పనిసరిగా సమావేశం కావాలి

2) జిల్లా పరిషత్ సమావేశాలు నెలకొకసారి తప్పనిసరిగా జరగాలి

3) 1, 2

4) ఏదీకాదు

**23.** పంచాయతీ సెక్రటరీని ఎవరు నియమిస్తారు?

1) ఏపీపీఎస్సీ (APPSC)

2) రాష్ట్ర ప్రభుత్వం

3) కలెక్టర్

4) రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి

**24.** కింది ఏ విధులను పంచాయతీ సెక్రటరీ నిర్వహిస్తారు?

1) పరిపాలనాపరమైన విధులు

2) సమన్వయ సంబంధ విధులు

3) సాంఘిక సంక్షేమ అభివృద్ధికి సంబంధించిన విధులు

4) పైవన్నీ

**25.** కిందివాటిలో సరైన వ్యాఖ్యలను గుర్తించండి.

1) ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం జనవరి 2, ఏప్రిల్ 14, జులై 1, అక్టోబరు 3వ తేదీల్లో తప్పకుండా గ్రామసభ ఏర్పాటు చేయాలి

2) కనీసం 50 మంది లేదా 10% గ్రామసభ సభ్యులు కోరితే మిగతా రోజుల్లో కూడా సర్పంచ్ గ్రామసభను ఏర్పాటు చేయాలి.

3) పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సంవత్సరానికి రెండుసార్లు (కనీసం) గ్రామసభ నిర్వహించకపోతే సర్పంచ్ తన పదవిని కోల్పోతాడు. తిరిగి ఏడాదిపాటు ఎన్నికకు అనర్హుడు అవుతాడు

4) పైవన్నీ సరైనవే

**26.** కింది అంశాలను జతపరచండి.

| **జాబితా – I** | **జాబితా – II** |
|---|---|
| **(కమిటీ)** | **(నియమించిన సంవత్సరం)** |
| a) పురుషోత్తం పాయ్ | i) 1991 |
| b) సి. నరసింహం | ii) 1963 |
| c) జలగం వెంగళరావు | iii) 1968 |
| d) బి.పి.ఆర్. విఠల్ | iv) 1971 |

1) a-ii, b-iv, c-iii, d-i
2) a-ii, b-iv, c-i, d-iii
3) a-iv, b-ii, c-iii, d-i
4) a-iv, b-ii, c-i, d-iii

**27.** పంచాయతీ రాజ్ వ్యవస్థకు సంబంధించి ఎం.టి. రాజు కమిటీని ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?

1) 1963 2) 1968 3) 1971 4) 1959

**28.** 4 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న గ్రామ పంచాయతీలు?

1) గ్రేడ్ 1 గ్రామ పంచాయతీలు

2) గ్రేడ్ 2 గ్రామ పంచాయతీలు

3) గ్రేడ్ 3 గ్రామ పంచాయతీలు

4) గ్రేడ్ 4 గ్రామ పంచాయతీలు

**29.** కింది అంశాలను జతపరచండి.

| **జాబితా – I** (ప్రకరణ) | **జాబితా – II** (వివరణ) |
|---|---|
| a) 243 (ఎ) | i) గ్రామసభ |
| b) 243 (డి) | ii) రిజర్వేషన్లు |
| c) 243 (ఐ) | iii) రాష్ట్ర ఆర్థిక సంఘం |
| d) 243 (కె) | iv) రాష్ట్ర ఎన్నికల సంఘం |

1) a-i, b-ii, c-iii, d-iv 2) a-i, b-ii, c-iv, d-iii
3) a-ii, b-i, c-iii, d-iv 4) a-ii, b-i, c-iv, d-iii

**30.** 73వ రాజ్యాంగ సవరణ చట్టం దేనికి సంబంధించింది?
1) పంచాయతీలు 2) మున్సిపాలిటీలు 3) పార్టీ ఫిరాయింపులు 4) సహకార సంఘాలు

**31.** 73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగంలోని 9వ భాగంలో పంచాయతీరాజ్ సంస్థలకు సంబంధించి ఎన్ని అధికరణలను చేర్చారు?
1) 15 2) 16 3) 17 4) 18

**32.** గ్రామసభ అంటే ...............
1) గ్రామ ప్రజలు 2) గ్రామ ఓటర్లు 3) సర్పంచ్, మెంబర్లు 4) వార్డు మెంబర్లు

**33.** పంచాయతీరాజ్ వ్యవస్థ దేనికి ఉదాహరణ?
1) కేంద్రీకరణ 2) వికేంద్రీకరణ 3) అధికార దత్తత 4) ఏకాగ్రతావధి

**34.** మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను సిఫారసు చేసిన కమిటీ ఏది?
1) బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ 2) అశోక్ మెహతా కమిటీ
3) సర్కారియా కమిటీ 4) బి.పి.ఆర్. విఠల్ కమిటీ

**35.** రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను ఎవరు నియమిస్తారు?
1) రాష్ట్ర గవర్నర్ 2) రాష్ట్ర ముఖ్యమంత్రి 3) రాష్ట్రపతి 4) ప్రధానమంత్రి

**36.** ఆధునిక కాలంలోని జిల్లాతో పోల్చదగిన మొగల్ పరిపాలనా యూనిట్ ఏది?
1) జనపద 2) సర్కార్ 3) సుబాహ్ 4) పరగణా

**37.** రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను తొలగించే అధికారం ఎవరికి ఉంది?
1) రాష్ట్ర గవర్నర్ 2) రాష్ట్రపతి 3) ముఖ్యమంత్రి 4) ప్రధానమంత్రి

**38.** ఏ సంవత్సరం తర్వాత ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నట్లయితే స్థానిక సంస్థల్లో పోటీచేయడానికి అనర్హులు?
1) 1995, మే 30 2) 1996, మే 30 3) 1997, మే 30 4) 1998, మే 30

**39.** కిందివాటిలో సరైన వ్యాఖ్యలను గుర్తించండి.
1) గ్రామసభ గ్రామపంచాయతీకి శాసనశాఖగా పనిచేస్తుంది
2) ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి గ్రామసభ ఒక ప్రాతిపదిక
3) గ్రామంలోని ఓటర్లందరూ గ్రామసభలో సభ్యులు
4) పైవన్నీ

**40.** జిల్లాస్థాయిలో సామాజిక న్యాయకమిటీల ఏర్పాటును సూచించిన కమిటీ?

1) జలగం వెంగళరావు కమిటీ
2) సి. నరసింహం కమిటీ
3) బి.పి.ఆర్. విఠల్ కమిటీ
4) ఎం.టి.రాజు కమిటీ

**41.** స్థానిక సంస్థల్లో 50% స్థానాలను మహిళలకు కేటాయించిన మొదటి రాష్ట్రం?

1) కేరళ 2) పశ్చిమ్ బంగ 3) గుజరాత్ 4) బిహార్

**42.** ఏ రాష్ట్రం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు వేయడాన్ని తప్పనిసరిచేస్తూ చట్టాన్ని రూపొందించింది?

1) కేరళ 2) పశ్చిమ్ బంగ 3) గుజరాత్ 4) బిహార్

**43.** గ్రామసభ ద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న రాష్ట్రం ఏది?

1) కేరళ 2) పశ్చిమ్ బంగ 3) గుజరాత్ 4) బిహార్

**44.** షెడ్యూల్డ్ ప్రాంతాల్లో స్థానిక సంస్థల ఏర్పాటు కోసం భారత పార్లమెంటు PESA (Panchayat Raj Extension to Scheduled Areas) చట్టాన్ని ఎప్పుడు రూపొందించింది?

1) 1994 2) 1995 3) 1996 4) 1997

**45.** భారతదేశంలో స్థానిక స్వపరిపాలనా సంస్థల పనితీరును ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అవార్డు?

1) నిర్మల్ గ్రామీణ పురస్కార్
2) స్వచ్ఛ భారత్ పురస్కార్
3) ఉత్తమ గ్రామీణ పురస్కార్
4) అభయ గ్రామీణ పురస్కార్

**46.** నిర్మల్ గ్రామీణ పురస్కార్‌లో భాగంగా ఉత్తమ గ్రామపంచాయతీకి ఎంత పారితోషికం అందిస్తారు?

1) రూ. 10 లక్షలు 2) రూ. $7\frac{1}{2}$ లక్షలు 3) రూ. 15 లక్షలు 4) రూ. 25 లక్షలు

**47.** నిర్మల్ గ్రామీణ పురస్కార్‌లో భాగంగా ఉత్తమ జిల్లా పరిషత్‌కు ఎంత పారితోషికం అందిస్తారు?

1) రూ. 10 లక్షలు 2) రూ. $7\frac{1}{2}$ లక్షలు 3) రూ. 15 లక్షలు 4) రూ. 25 లక్షలు

**48.** కేంద్రంలో పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 2001 2) 2002 3) 2003 4) 2004

**జవాబులు**

1-1; 2-2; 3-3; 4-1; 5-2; 6-4; 7-2; 8-1; 9-2; 10-3; 11-3; 12-1; 13-1; 14-3; 15-1; 16-2; 17-4; 18-4; 19-1; 20-1; 21-4; 22-3; 23-2; 24-4; 25-4; 26-1; 27-2; 28-1; 29-1; 30-1; 31-2; 32-2; 33-2; 34-1; 35-1; 36-2; 37-2; 38-1; 39-4; 40-1; 41-4; 42-3; 43-1; 44-3; 45-1; 46-2; 47-4; 48-4.

**రచయిత: షేక్ పీర్‌సాహెబ్**